RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శుక్రవారం 17.04.2026 సంపుటి : 03 సంచిక : 131 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Friday 17.04.2026 Volume: 03 Issue 131 Pages 08 Cost 5/

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## ఏపీకి 38.. తెలంగాణకు 26

### తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న లోక్‌సభ స్థానాలు



**ఢిల్లీ:** లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగదని అమిత్ షా స్పష్టం చేశారు.డీలిమిటేషన్ తర్వాత ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయని అమిత్ షా వెల్లడించారు . అలాగే తెలంగాణలో లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయన్నారు. ఇక, తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. మొత్తంగా 50 శాతం సీట్లు పెరుగుతాయన్నారు. దక్షిణాది జనాభా శాతం కంటే సీట్లు ఎక్కువగా పెరుగుతాయని అమిత్ షా చెప్పారు. విపక్షాలు అబద్ధాలు చెబుతూ ప్రజలను అనవసరంగా ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అన్ని ప్రాంతాలకూ సమాన న్యాయం జరుగుతుందని తేల్చి చెప్పారు. ప్రస్తుతం 543 ఉన్న లోక్‌సభ సీట్లను డీలిమిటేషన్ తర్వాత దాదాపు 50% పెంచి 850 వరకు తీసుకెళ్లే ప్రణాళిక ఉందని కేంద్రం తెలిపింది.

### రాజ్యసభ సభ్యులుగా

## వేం, సింఘ్వీ ప్రమాణం

### రాష్ట్ర ప్రభుత్వం తరపున పార్లమెంటులో పోరాడతా

### తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తా: నరేందర్‌రెడ్డి



5లో..

### తెలంగాణపై ఎంపీ తేజస్వి సూర్య

## వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బ్రిటీషర్ల కన్నా నీచమైన రీతిలో వ్యవహరించినట్లు ఆరోపించారు. ఇండియా , పాకిస్థాన్‌ను విడగొట్టినట్లుగా ఆంధ్రా, తెలంగాణను విభజించారని ఎంపీ సూర్య ఆరోపించారు. లోక్‌సభలో ఇవాళ రాజ్యాంగ సవరణ బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశవిభజనతో పోల్చడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



# ఎలాంటి వివక్ష లేదు


### ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం లేదు

### పునర్విభజనలో ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపబోం

### మహిళా బిల్లును వ్యతిరేకిస్తే మూల్యం తప్పదు

### లోక్‌సభలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధించిన నియోజక వర్గాల పునర్విభజనలో పెద్దదైనా, చిన్నదైనా, ఉత్తరాది అయినా దక్షిణాది అయినా, తూర్పు అయినా పడమర అయినా ఏ రాష్ట్రం పట్ల వివక్ష ఉండదని ప్రధాని మోదీ గురువారం స్పష్టం చేశారు. ఈ సంస్కరణను వ్యతిరేకించే వారిని దేశంలోని మహిళలు క్షమించబోరని ఆయన హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ, డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రవేశపెట్టిన మూడు బిల్లులపై లోక్‌స భలో జరుగుతున్న చర్చలో పాల్గొన్న ప్రధాని.. డీలిమిటేషన్ ప్రక్రియ ఫలితంగా ఏ రూపంలోనూ లోక్‌సభ సీట్ల నిష్పత్తి తగ్గదని స్పష్టం చేశారు. 2029లో మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు తాము ఘనతను కోరుకోవడం లేదని, ఆ ఘనతను ప్రతిపక్షానికే ఇస్తామని మోదీ అన్నారు. మీరు వ్యతిరేకిస్తే నాకు రాజకీయ లబ్ధి చేకూరడం సహజం. కాని మీరు నాతోపాటే నడిస్తే ఎవరికీ ఎలాంటి రాజకీయ ప్రయోజనం చేకూరదు అని ఆయన అన్నారు. ఈ దేశ మహిళలకు తామే ఏదో అందచే స్తున్నామన్న భ్రమలో ఎవరూ ఉండకూడదని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అది వారి హక్కని ప్రధాని చెప్పారు. మాకు ఎటువంటి ఘనత వద్దు. మీరు నన్ను గ్యారెంటీ(హామీ) అనే పదం వాడమంటే నేను గ్యారెంటీ అనే పదం వాడతాను. మీరు నన్ను ప్రామిస్ చేయమంటే నేను ప్రామిస్ అనే పదం వాడతాను. ఎందుకంటే ఉద్దేశం స్పష్టంగా ఉంటే మాటలతో ఆటలు ఆడాల్సిన అవసరం లేదు అని మోదీ స్పష్టం చేశారు.గతంలో మహిళలకు ఈ హక్కు ఇవ్వడాన్ని వ్యతిరేకించిన వారిని ఈ దేశ మహిళలు క్షమించలేదని, వారు పర్యవ సానాలను ఎదుర్కొన్నారని మోదీ అన్నారు. దీన్ని రాజకీయ త్రాసులో తూచవద్దని, ఇది జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయమని ప్రధాని అన్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు మనల్ని చూస్తు న్నారు. మన నిర్ణయాలను చూస్తారు. కానీ నిర్ణ యం కంటే ఎక్కువగా వారు మన ఉద్దేశాన్ని విశ్లేషిస్తారు. మన ఉద్దేశంలో ఏ మాత్రం లోపం ఉన్నా ఈ దేశ మహిళలు ఎప్ప టికీ క్షమించరు అని ఆయన చెప్పారు. 2023లో పార్లమెం ట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టంపై చర్చిస్తున్నపుడు త్వరపడండి అని ప్రజలు అన్నారని మోదీ చెప్పారు. కానీ అది 20 24లో(ఎన్నికలు) జరగలేదు. ఎందు కంటే అంత తక్కువ సమయంలో దీన్ని పూర్తి చేయడం సా ధ్యం కాదు. ఇప్పుడు 2029 వరకు మనకు సమయం ఉంది. ఒక వేళ 2029లో కూడా దీన్ని అమలు చేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మనం ఊహించవచ్చు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదన్నదే ప్రస్తుత అవసరం అని ఆయన చెప్పారు.



### తమిళనాట

## ‘డీలిమిటేషన్’ మంటలు

### జ్వాలలు ఢిల్లీకి వ్యాపించడం ఖాయం : స్టాలిన్



**చెన్నై, ఏప్రిల్ 16:** కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు వ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. డీఎంకే పిలుపుమేరకు గురువారం ఉదయం నుంచి ఆ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా తమ నివాసాలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో నల్లజెండాలు ఎగురవేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న డీలిమిటేషన్ బిల్లు ప్రతులను ఈ సందర్భంగా దహనం చేశారు. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నామక్కల్‌లో నల్లజెండాను ఎగురవేసి, డీలిమిటేషన్ బిల్లు ప్రతులను తగలబెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎంకే నేతలు నల్లదుస్తులు ధరించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ‘రాష్ట్రమంతటా ప్రతిఘటన జ్వాలలు వ్యాపించనివ్వండి. బీజేపీ అహంకారం అంతమవ్వాలి. పూర్వం నిర్బంధ హిందీ అమలును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిన జ్వాలలు ఢిల్లీ వరకు వ్యాపించాయి. అలాగే డీలిమిటేషన్ వ్యతిరేక జ్వాలలూ ఢిల్లీ వరకు వ్యాపించడం ఖాయం’ అని ఓ ప్రకటనలో సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన

- 50% ఫార్ములా ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన
- లోక్‌సభ ముందుకు మహిళా కోటా, డీలిమిటేషన్ బిల్లులు
- 17 నుంచి 26కు చేరనున్న తెలంగాణ లోక్‌సభ స్థానాలు
- 33 శాతం రిజర్వేషన్లతో మహిళలకు దక్కే సీట్లు 272
- పార్లమెంట్‌లో వివరాలను వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం
- పునర్విభజనతో ఏ రాష్ట్రమూ నష్టపోదన్న ప్రధాని మోదీ
- లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యం పెరుగుతుందన్న షా
- బిల్లు ఆమోదం పొందితే దేశంలో ప్రజాస్వామ్యం అంతం
- మహిళా కోటాను పునర్విభజనతో లింక్‌పై విపక్షం ఫైర్
- నేడు సాయంత్రం 4 గంటలకు బిల్లులపై లోక్‌సభలో ఓటింగ్

## లోక్‌సభ సీట్లు 816

లోక్‌సభ స్థానాల పునర్విభజనపై క్రమంగా ఓ స్పష్టత వస్తున్నది. బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చిన నేపథ్యంలో.. డీలిమిటేషన్‌పై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలపై కేంద్రం స్పష్టతనిచ్చేందుకు ప్రయత్నించింది. పునర్విభజన పూర్తయితే ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్య 816కు చేరుతుందని ప్రకటించింది. అయితే దక్షిణాదికి సీట్లసంఖ్యలో అన్యాయమేదీ జరుగబోదని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా చెప్తున్నా.. బిల్లు చుట్టూ అల్లుకున్న అనుమానాలు, వెల్లువెత్తుతున్న అభ్యంతరాలు తొలగిపోలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థపై బీజేపీ దాడిచేస్తున్నదని విపక్ష సభ్యులు విమర్శిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్ల పెంపు.. మూడు కీలక బిల్లులపై శుక్రవారం లోక్‌సభలో ఓటింగ్ జరుగనున్నది.



5లో..

## అక్రిడిటేషన్ రాయితీ కోసమే..

# 'అది లేకున్నా జర్నలిస్టే'

- జెఎస్ఎస్ నేత సిలువేరు శ్రీనివాస్
- కార్డు ఉంటేనే పాత్రికేయుడు అనే ప్రచారం సరికాదు
- జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
- జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్




**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ అనేది కేవలం రైల్వే, బస్ పాస్, హెల్త్ కార్డ్ లాంటి రాయితీల కోసమేనని, అది ఉంటేనే నిజమైన జర్నలిస్ట్ అని ప్రచారం చేయడం అవగాహనా రాహిత్యమేనని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఇటీవల సోషల్ మీడియాలో, కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో జరుగుతున్న చర్చపై స్పందించారు. "ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ ఇచ్చే అక్రిడిటేషన్ కార్డు కేవలం ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రవేశం, ప్రయాణ రాయితీలు, వైద్య సౌకర్యాల కోసం ఇచ్చే గుర్తింపు మాత్రమే, అది జర్నలిస్టుకు కొలమానం కాదు" అని శ్రీనివాస్ తెలిపారు.

**పల్లె విలేకరే నిజమైన జర్నలిస్ట్:** "గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో చిన్న పత్రికల్లో పనిచేసే వందలాది మంది విలేకరులకు అక్రిడిటేషన్ ఉండదు. మరి వాళ్లను జర్నలిస్టులు కాదనగలమా? పల్లెలో తాగునీటి సమస్యను, రోడ్లపై గుంతను, రైతు కష్టాన్ని వెలుగులోకి తెచ్చేది వారే, కలంతో ప్రజల పక్షాన నిలబడే



నిజాయితీనే అసలైన అర్హత" అని ఆయన పేర్కొన్నారు. కొంతమంది కొత్తగా వచ్చినవారు అక్రిడిటేషన్‌ను ఒక హోదాగా భావించి సీనియర్లను, గ్రామీణ విలేకరులను చిన్నచూపు చూడటం సరికాదని సిలువేరు శ్రీనివాస్ అన్నారు. వృత్తి ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించడం, సమాజం పట్ల బాధ్యతతో మెలగడమే జర్నలిస్టుకు అసలైన కొలమానం, కార్డు కాదని ఆయన ఉద్ఘాటించారు.

**మోసాలపై హెచ్చరిక:** కొంతమంది అక్రిడిటేషన్ ఇప్పిస్తామని చెప్పి 20 వేల నుండి 60-70 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నట్టు వింటున్నామని, ఇలాంటి మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ హెచ్చరించారు.

జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలని, అక్రిడిటేషన్ ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరూ జర్నలిస్టేనని జేఎస్ఎస్ నేత సిలువేరు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

హిందువుల ఐక్యత.. జాతీయ సమైక్యత లక్ష్యంగా

## హిందూ ధర్మ సమ్మేళనం

-ఈ నెల 18న కాశిబుగ్గలో సమ్మేళనం

-బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ ముఖ్య అతిథి



**జనోదయ :వరంగల్ ప్రతినిధి**

హిందువుల ఐక్యత, జాతీయ సమైక్యత లక్ష్యంగా హిందూ ధర్మ సమ్మేళనాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 5:30 గంటలకు కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయం ముందు నిర్వహిస్తున్నట్లు హిందూ ధర్మ సమ్మేళన సమితి తెలిపింది.నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమని, హిందూ సమాజాన్ని సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ, శ్రీ జగద్గురు గీతా ఆశ్రమం.ముఖ్య వక్త కశింశెట్టి కరుణా సాగర్, సీనియర్ న్యాయవాది, తెలంగాణ హైకోర్టు.మహిళా వక్త నీలం నిర్మల, మాతృశక్తి సంయోజిక, మెహరాలి, ఢిల్లీ.హిందూ ధర్మ సమ్మేళన సమితి - తిలక్ బస్తీ, కాశిబుగ్గ, వరంగల్ గౌరవ అధ్యక్షులు గోనె జగదీశ్వర్, అధ్యక్షులు కాంచనపల్లి కృష్ణాకర్ రాజు, ఉపాధ్యక్షులు రాంపెల్లి బాలరాజు, గుర్రం ప్రభాకర్, సిరుమల్ల తిలక్, రడం వీరేష్ బాబులు ప్రధాన కార్యదర్శి ములుకుంట్ల విష్ణు,కోశాధికారి మండల చంద్రశేఖర్ పాల్గొంటారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక భారతమాత హారతి, అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సమ్మేళనంలో అందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానించారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- జెఎస్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కన్నూరి రాజు
- జెఎస్ఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ నియామకం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా బందెల రాజశేఖర్
- త్వరలో విస్తరించే జాతీయ,రాష్ట్ర కమిటీల్లోకి జిల్లాకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తాం
- త్వరలోనే జెఎస్ఎస్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహణ
- జెఎస్ఎస్ నాయకత్వ ప్రకటన



**జనోదయ, ఉమ్మడి కరీంనగర్**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కన్నూరి రాజు పేర్కొన్నారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గారె ్డన్‌లో జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, డాక్టర్ కానుగంటి రాజు సూచనలతో జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం( జెఎస్ఎస్. రిజిస్టర్ నెంబర్ 914/2015) ఎన్నికలు పెద్దపెల్లి జిల్లా కన్నూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగాయి. ఈ సందర్భంగాపెద్దపల్లి జిల్లా కమిటి సభ్యుల సమక్షంలో కమిటీ వేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా బందెల రాజ్ కుమార్ (తెలుగు ప్రభ జిల్లా ప్రతినిధి)ను నియమించారు.

**కమిటీ వివరాలు..**పెద్దపల్లి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంద భాస్కర్, జిల్లా అధ్యక్షులుగా వెన్నంపల్లి శ్రీనివాస్,జనరల్ సెక్రటరీగా ఓడ్నాల తిరుపతి, ఉపాధ్యక్షులు రావుల రాజ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంథని రఘువీర ప్రసాద్, కోశాధికారి భీమనపల్లి ఓమేష్, ప్రచార కార్యదర్శి చిగూరు అనిల్, సహాయ కార్యదర్శి ఎస్కె షకీల్ తో పాటు మరి కొంత మందిని జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నామని రాజు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీని నియమిస్తామన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి మరికొంతమంది సభ్యులకు రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని ఈ సందర్భంగా జెఎస్ఎస్ జాతీయ నాయకత్వం ప్రకటించింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... నాపై నమ్మకముంచి నన్ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకునందుకు గాను కమిటీ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మహిళా సభ్యురాలు ఓడ్నాల లత,మాజి జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్,కంది కృష్ణారెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కుమార్,చంద్రగిరి శివ,బచ్చెలి నర్సమ్మ,బొంకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత వాహనాలతో పనులు

**కోట్లు దుర్వినియోగం కాకుండా మిగులుస్తున్నాం**

**మేయర్ మహంకాళి స్వామి**

**40వ డివిజన్‌లో పర్యటన**

**జనోదయ, గోదావరిఖని, ఏప్రిల్ 16:**

నగర పాలక సంస్థ స్వంత వాహనాలతో కాలువల్లో పూడిక తీయిస్తూ కాంట్రాక్ట్ పేర కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం కాకుండా మిగులుస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా 40 వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కజంపురం జయప్రద రాజేందర్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పూడిక తీత పనులకు లక్షల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు మాత్రం తూ తూ మంత్రంగా చేపట్టడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ ఆనవాయితీకి చరమ గీతం పాడుతూ డబ్బులు వృథా చేయకుండా నగర పాలక సంస్థ స్వంత వాహనాలు , మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందితోనే ప్రధాన కాలువల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పూడిక తొలగించే పనులు చేపడుతున్నామని అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా తాను , స్థానిక కార్పొరేటర్ తో పాటు పాలక వర్గ సభ్యులు , అధికార యంత్రాంగం , సిబ్బంది స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటూ పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని అన్నారు. ఉల్లి గడ్డల బజార్‌లో ప్రవహిస్తున్న డ్రైయిన్ ఆక్రమణకు గురై భవనాలు నిర్మించడంతో పూడిక తీసే పనులకు ఆటంకం కలుగుతున్నదని అన్నారు. అయినప్పటికీ పట్టు విడువకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో పూడిక తీయించే పనులను చేయిస్తున్నామని అన్నారు. పూడిక తీయించని పక్షంలో రాబోయే వర్షాకాలంలో కాలువ నిండి మురుగు నీరు ఇళ్ళల్లోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. డ్రైయిన్ ప్రక్కన నివసిస్తున్న వారు చెత్త కాలువల్లో పడవేయకుండా సహకరించాలని కోరారు. కాలువ ఒడ్డున ఖాళీ స్థలాల్లో చెత్త తొలగించే పనుల్లో



నగర మేయర్ మహంకాళి స్వామి, పలువురు కార్పొరేటర్లు , అధికారులు కూడా శ్రమ దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నవారందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో అల్పాహార ఏర్పాట్లు చేశారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇఇ పివి రామన్, టి పి ఎస్ నవీన్, డిఇ అఫ్జాల్, ఎఇ జమీల్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' మార్కెట్ ఏరియాలో ట్రాఫిక్ అల్లకల్లోలం

**- ఫ్రూట్ షాప్‌ల ముందు గజిబిజి**

**- ఎన్నిసార్లు ఫైన్లు వేసిన అదే తీరు**



**(జనోదయ-గోదావరిఖని)**

గోదావరిఖని కూరగాయల మార్కెట్ ముందు ట్రాఫిక్ అల్లకల్లోలంగా మారింది. గజిబిజి ట్రాఫిక్ తో జనాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మెయిన్ రోడ్డుపై చిరు వ్యాపారులు, ఆటో, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌తో ఇక్కడ ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ఇక ఇక్కడి ఫ్రూట్ షాప్‌ల ముందు దినాం వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. రోడ్డు పై బ్రిడ్జ్ ఉండడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రతి నిత్యం ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉంది. ట్రాఫిక్ పోలీసులు ఎన్నిసార్లు ఫైన్ లు వేసిన ఫ్రూట్ షాప్, ఆటో డ్రైవర్లలో మార్పు రావడం లేదు. గతంలో మార్కెట్ ఏరియాలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కొరకు ఒక కానిస్టేబుల్‌ను నియమించారు. కొన్ని దినాల తర్వాత కానిస్టేబుల్‌ను పెట్టడం లేదు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసు అధికారులు స్పందించి ఆటో డ్రైవర్లు, ఫ్రూట్ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని, ట్రాఫిక్ సమస్యను తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ క్రీడాకారులకు తోడ్పాటునందిస్తాం




**మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**

**ఓరుగల్లు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి**

**మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**

**జనోదయ, హైదరాబాద్/ హనుమకొండ**

తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తోడ్పాటునందిస్తాం అని, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 8 ఎడిషన్ పోటీల విజేతలకు చెక్, ట్రోఫీలను కేటీఆర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో గొప్ప క్రీడా పాలసీ తీసుకొని రావాల్సిన అవసరం ఉందని, వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ గులాబీ శ్రేణులను, కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను అభినందించారు.

**ఓరుగల్లు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి... దాస్యం**

ఓరుగల్లు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, హనుమకొండ జిల్లా పరిధిలోని పేద క్రీడాకారులకు చేయూతనందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. పోటీల్లో పాల్గొన్న క్రీడా కారులను, టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన కాకతీయ క్రికెట్ అకాడమీ బృందాన్ని అభినందించారు. అనంతరం కేసీఆర్ క్రికెట్ కప్ 8 ఎడిషన్ పోటీల్లో టోర్నీ విన్నర్ గా 51వ డివిజన్, రన్నర్స్ గా నిలిచిన 49వ డివిజన్ టీమ్ సభ్యులకు కేటీఆర్ చేతుల మీదుగా విజేతలకు నగదు, ట్రోఫీ ప్రధానం చేశారు. డిపార్ట్మెంట్ క్రికెట్‌లో విన్నర్‌గా నిలిచిన అంజలి కిడ్నీ కేర్ సెంటర్ హాస్పిటల్ టీం, రన్నర్ అప్‌గా నిలిచిన సంకీర్తన హాస్పిటల్ టీం లకు సైతం ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన వేం నరేందర్ రెడ్డి

**ఎమ్మెల్యే నాగరాజు, నేతల శుభాకాంక్షలు**



**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గురువారం ఢిల్లీ పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆశయాల సాధనలో రాజ్యసభ సభ్యునిగా ఆయన సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు కూడా వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి ఎన్నిక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, రాజ్యసభ వేదికగా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పల్లె ప్రాంతంలో మెరిసిన ఆణిముత్యం

ఇంటర్ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన భారతి

జనోదయ : డి హీరేహాళ్

పల్లె ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రతిభావంతురాలు భారతి తన కృషి, పట్టుదలతో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లా టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.సాధారణ కుటుంబానికి చెందిన ఆమె, అనేక కష్టాలను అధిగమిస్తూ చదువులో అగ్రస్థానాన్ని సాధించడం విశేషం.వివరాల్లోకి వెళితే డి హీరేహాళ్ మండలం హోసగుడ్డం గ్రామనికి చెందిన భారతి ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించినది తన చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాలలో కొనసాగించినది అనంతరం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్ చదువును డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాల యందు ఇంటర్మీడియట్ (పైఎంపిసి) గ్రూప్ ప్రథమ సంవత్సరం చదువును అభ్యసించినది ఈ ఇంటర్మీడియట్ పరీక్షల అనంతరం పరీక్ష ఫలితాలలో 500 మార్కులకు గాను 493 మార్కులను సాధించి జిల్లాలోని ప్రథమ స్థానాన్ని సాధించినది భారతి విజయం గ్రామ యువతకు ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు విద్యార్థి భారతిని ఘనంగా



సన్మానించడం జరిగినది అలాగే రాబోవు రోజులలో తన ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు తెలియజేశారు ఈ బాలిక చదువు పట్ల శ్రద్ధ చూపినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ శిల్పా మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బందికి విద్యాశాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆమె సాధనపై గర్వపడుతూ, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్



జనోదయ : బెల్లంపల్లి

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని కాంత చౌరస్తాలో రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ ఉద్యోగులు ద్విచక్ర వాహనాలు,కార్లు నడిపే టప్పుడు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ఫోటోలు, సందేశాలను వాట్సాప్ గ్రూపులలో, ఇన్‌స్టాగ్రామ్ గ్రూపులలో సోషల్ మీడియా వేదికల్లో షేర్ చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆటోలపై ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, రియల్ వ్యూ మిర్రర్లు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. ఆటో, పూలు బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెన్నూరు మండల ప్రజా పరిషత్ నందు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

జనోదయ : ఆర్ సి చెన్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదేశముల మేరకు గురువారం రోజున ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మంచిర్యాల చెన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజులు భాగంగా మండల సభకు హాజరు కావడం జరిగింది.మరియు మండల ప్రత్యేక అధికారి, చెన్నూరు మరియు జిల్లా పంచాయతీ అధికారి మంచిర్యాల డి. వెంకటేశ్వరరావు అధ్వర్యాములో మెదటగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ముఖ్యమంత్రి సందేశము చదివి వినిపించడమైనది. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కల్యాణ లక్ష్మీ గృహ జ్యోతి,రైతు రుణ మాఫీ , చేయూత పెన్షన్స్, సంబందించిన లబ్దిదారులకు. సంక్షేమ పథకాలు అందుతున్నాయి.అని చెప్పడం జరిగింది. ఇంకాఎవరైనా పథకాలు అందన వారు ఉంటే అందరికి అందే విదంగా చర్యలు తీసుకొంటామని తెలిపినారు. ప్లాస్టిక్ నిషేదం పై ప్రతిజ్ఞ చేయడమైనది.అందరు ప్లాస్టిక్ నిషేదం



పాటించాలని అన్ని గ్రామ పంచాయతీల లో చేయాలని కొరినారు. చీా ప్రవశ్రీఎవ్ చీశీ వత్‌తీఎం పైన ఆహగాహన చేసినారు.ఈ కార్యక్రమములో ఎం. మోహన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి చెన్నూరు ఈ. మల్లికార్జున్ తహశీల్దార్ చెన్నూరు ఎం.డి. అజ్మత్ అలీ, మండల పంచాయతీ అధికారి చెన్నూరు అలాగే సమస్త మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయి అధికారులు , పోలీసు అధికారులు మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళ సంఘాము సభ్యులు గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొత్త కోర్టు ప్రారంభంతో

## ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

ఏప్రిల్ 17న ఉదయం 9.30 గంటలకు

వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవం

మంథని : పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నూతనంగా ఏర్పాటు చేయబడిన సందర్భంగా, రేపు ఏప్రిల్ 17న ఉదయం 9.30 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడనుందని ప్రధాన జిల్లా డ సెషన్స్ న్యాయమూర్తి సునీత కుంచాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ (పెద్దపల్లి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి) ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో కోర్టును ప్రారంభించనున్నారని,ఇతర గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.ఈ నూతన కోర్టు ప్రారంభంతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా సెషన్స్ న్యాయమూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వేం నరేందర్ రెడ్డికి కాటన్ అసోసియేషన్ నేతల 'అభినందనలు'

పార్లమెంటులో పుష్పగుచ్ఛం,శాలువాతో ఘన సత్కారం

బొమ్మినేని రవీందర్ రెడ్డి,ఓలం ఉపేందర్ హాజరు

జనోదయ : వరంగల్

రాజ్యసభ సభ్యునిగా ఇటీవల ఎన్నికై గురువారం ఢిల్లీ పార్లమెంటు భవనంలో ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జూ×) అసోసియేట్ డైరెక్టర్, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, కేసముద్రం ఛాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు ఓలం ఉపేందర్ పార్లమెంటు భవనంలోని రాజ్యసభ హాలులో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎంపిక కావడం హర్షణీయం. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ సమస్యలు పార్లమెంటులో బలంగా వినిపించడమే కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి ఆయన తన వంతు విశేష కృషి చేస్తారని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు.వేం నరేందర్ రెడ్డి రాజ్యసభలో అడుగుపెట్టడం తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు గర్వకారణమని రవీందర్ రెడ్డి కొనియాడారు.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్య





మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని, రాష్ట్ర పార్లమెంటు సభ్యులను, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బొమ్మినేని రవీందర్ రెడ్డి కలిసి మాట్లాడారు.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు

బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్

మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న

జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి

వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Regd.No. 914/2015

JSS JOURNALISTS SANKSHEMA SANGAM



TELANGANA ANDHRAPRADESH TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి, జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# నిషేధిత ప్లాస్టిక్ పేపర్ ప్లేట్ల అక్రమ తయారీ కంపెనీ పై 'టాస్క్‌ఫోర్స్ కొరడా'

**3 లక్షల విలువైన సరుకు స్వాధీనం**

**పెన్షన్‌పురలో సుగుణ పేపర్ ప్లేట్స్ పై మెరుపు దాడి**

**నిర్వాహకుడికి రూ.13 వేల జరిమానా, నోటీసులు జారీ**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ నగర శివారు పెన్షన్‌పురలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్ కోటెడ్ పేపర్ ప్లేట్లను అక్రమంగా తయారు చేస్తున్న "సుగుణ పేపర్ ప్లేట్స్" కంపెనీపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ. 3,00,000/- విలువ గల నిషేధిత ప్లాస్టిక్ పేపర్ ప్లేట్ల ఉత్పత్తులు, ముడి సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలు: వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్ తన సిబ్బందితో కలిసి సంగ సంజీవ్ నడుపుతున్న "సుగుణ పేపర్ ప్లేట్స్" తయారీ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీపై దాడి చేశారు. తనిఖీల్లో పర్యావరణానికి అత్యంత హానికరమైన, ప్రభుత్వం నిషేధించిన తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లను భారీగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు.షాప్ ఓనర్ సంగ సంజీవ్, సంజీవయ్య (66), తండ్రి రాములు, నివాసం పెన్షన్‌పుర, తిమ్మాపూర్ గ్రామం, ఖిలా వరంగల్‌పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు. తీసుకున్న చర్యలు: పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించినందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులు సదరు నిర్వా హకుడికి రూ. 13,000 జరిమానా విధించడంతో పాటు యూనిట్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, శ్రీధర్ పాల్గొన్నారు.సీపీ హెచ్చరిక: ఆహార భద్రత, పర్యావరణం విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నియంత్రణ చట్టం, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు పాటించని వారిపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్, ఏఎస్ఐ కె. సుధాకర్, కానిస్టేబుళ్లు మహమ్మద్ గౌస్ పాషా, అంజయ్య, శ్యామ్‌సుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

## తొర్రూరు ఆర్డీవో గణేష్

**జనోదయ : తొర్రూరు,16 ఏప్రిల్**

పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ తెలిపారు.మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు,ఆయా శాఖల అధికారులు హాజరైన సమావేశంలో వ్యవసాయం,ఆరోగ్యం, సంక్షేమం,విద్యా రోడ్డు భద్రత, స్త్రీ, శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ నిర్వహణలో చేపట్టిన సమావేశంలో ఆర్డిఓ మాట్లాడారు.పేదలకు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతోపాటు భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యచరణను చేపట్టిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, పారదర్శకతకు పెద్దపీటవేయాలన్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమస్యలు లేని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష అధికార పక్షానికి కొమ్ము కాయకుండా



గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మడిపల్లి సర్పంచ్ నలుగురి రామలింగం కోరారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరి చేయూత అవసరమని సోమారం సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి కోరారు.కాగా తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరు కావడం, మిగతా కౌన్సిలర్లు తమకేమీ సంబంధం అన్నట్లు డుమ్మా కొట్టడం పట్ల సమావేశంలో చర్చించుకున్నారు. బాధ్యతగల కౌన్సిలర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల విమర్శలు ఎదురయ్యాయి.సమావేశంలో మండల ప్రత్యేక అధికారి విజయ్ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మిషన్ భగీరథ ఈ ఈ సురేందర్, ఎస్సై అంజమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీలకు

# మజ్జిగ ప్యాకెట్ల అందజేత



**జనోదయ : బెల్లంపల్లి**

బెల్లంపల్లి మండలంలోని దుగ్నేపల్లి గ్రామపంచాయతీలో గురువారం ఉపాధి హామీ కూలీలకు ఎండ ప్రభావం తాకకుండా స్థానిక సర్పంచ్ జుమ్మడి లలితా బానయ్య ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్లూరి వినోద్ కుమార్,వార్డు సభ్యులు శ్యాం సుందర్,దుగుట రజిత రాజకుమార్,కోట రాధ,నాయకులు జుమ్మడి బానయ్య, సల్లూరి శ్రీనివాస్,సల్లూరి మోహన్, కోట సునీల్,తల్లూరి నారాయణ,నాగరాజు,కోట వెంకటస్వామి,సలూ ్లరి రజిత,దుగుట సుమన,జాడి అంజలి,ఉపాధి హామీ సీనియర్ మెట్‌లు చిరంజీవితో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# లోక్‌సభ సీట్లు 816 : ప్రధాని ప్రకటన

దేశంలో లోక్‌సభ సీట్ల పెంపునకు రంగం సిద్ధమైంది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, యూటీల్లో సీట్ల పెంపునకు సంబంధించిన మూడు కీలక బిల్లులను కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ స్థానాలు డీలిమిటేషన్ తర్వాత 816కు చేరనున్నట్టు తెలిపింది. మొత్తం లోక్‌సభ సీట్లలో 272 స్థానాలను మహిళలకు కేటాయించనున్నట్టు వెల్లడించింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా ఏ రాష్ట్రమూ నష్టపోదని ప్రధానమంత్రి మోదీ హామీనిచ్చారు. తమకు ఏ రాష్ట్రంపై వివక్ష లేదని పేర్కొన్నారు. 50 శాతం ఫార్ములా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌తో దక్షిణాదికి లోక్‌సభలో ప్రాతినిధ్యం మరింతగా పెరుగనున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ మూడు కీలక బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ నిర్వహించనున్నట్టు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగబోతున్నదని ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ ప్రారంభంలోనే నిరసనలకు దిగారు. మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే కంటే ముందు డివిజన్ ఆఫ్ ఓటును నిర్వహించాలని స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేశారు. విపక్షాల కోరిక మేరకు ఓటింగ్ నిర్వహించగా.. బిల్లుల ప్రవేశానికి అనుకూలంగా 251 మంది ఓటేయగా, వ్యతిరేకిస్తూ.. 185 మంది సభ్యులు ఓటేశారు. దీంతో 131 రాజ్యాంగ సవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, యూటీ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లులపై వాడీవేడి చర్చ సాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రతిపక్షాల వాదనలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 50 శాతం ఫార్ములాతో దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుతం లోక్‌సభలో ఐదు దక్షిణాది రాష్ట్రాలకు 129 సీట్లు ఉన్నాయన్న షా.. డీలిమిటేషన్ తర్వాత ఈ సంఖ్య 195కు చేరుతుందని తెలిపారు. దీంతోపాటు లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం ఇప్పుడున్న 23.76 శాతం నుంచి 23.89 శాతానికి పెరుగుతుందని పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రస్తుతం తెలంగాణకు 17 స్థానాలు ఉండగా, పెరిగిన తర్వాత సీట్ల సంఖ్య 26కు చేరుతుందన్నారు. అంటే లోక్‌సభలో 3.13 శాతంగా ఉన్న తెలంగాణ ప్రాతినిధ్యం.. డీలిమిటేషన్ తర్వాత 3.18 శాతానికి పెరుగుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం లోక్‌సభ స్థానాలు 25 ఉండగా, డీలిమిటేషన్ తర్వాత 38కు చేరుతాయని తెలిపారు. ఇదేవిధంగా కర్ణాటక సీట్లు 28 నుంచి 42కు, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కు, కేరళ సీట్లు 20 నుంచి 30కి పెరుగుతాయని వివరించారు.

# రాజ్యసభ సభ్యులుగా వేం,సింఘ్వీ ప్రమాణం

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పార్లమెంటులో పోరాడతా**

**తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తా: నరేందర్‌రెడ్డి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16**

తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ హాల్‌లో చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత అభిషేక్ మను సింఘ్వీ దేవుడిపై ప్రమాణం చేస్తూ హిందీలో ప్రమాణం చేశారు. అనంతరం వేం నరేందర్‌రెడ్డి భగవంతుడిపై విశ్వాసం చూపుతూ ఇంగ్లిష్‌లో ప్రమాణం చేశారు. వీరితో పాటు బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ (బీజేపీ), శివేశ్ కుమార్(బీజేపీ), ఉపేంద్ర కుశ్వాహా(ఆరఎలఎం), రాంనాథ్ ఠాకూర్(జేడీయూ), అసోం నుంచి తేరాష్ గోవల్ల(బీజేపీ), జొుజెన్ మోహన్(బీజేపీ), ప్రమోద్ బోరో(యూపీపీ ఎల్), ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ(బీజేపీ), దేవి నేతం(కాంగ్రెస్), హరియాణా నుంచి కరంవీర్ సింగ్ బోధ్(కాంగ్రెస్), సంజయ్ భాటియ(బీజేపీ), హిమాచల్ ప్రదేశ్ నుంచి అనురాగ్ శర్మ(కాంగ్రెస్), మహారాష్ట్ర నుంచి వినోద్ శ్రీధర్ తావ్డే(బీజేపీ), ఒడిసా నుంచి సుజీత్ కుమార్ (బీజేపీ) రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేశారు. నూతన సభ్యులకు రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, వేం నరేందర్‌రెడ్డి, అభిషేక్ మనుసింఘ్వీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, సీతక్కతోపాటు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేత



లు హాజరయ్యారు. నూతన రాజ్యసభ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు నాయకులు పోటీ పడ్డారు. తెలంగాణ హక్కుల సాధనకు కృషి చేస్తానని ఎంపీ వేం నరేందర్ రెడ్డి తెలిపారు. తనకు అవకాశం కల్పించిన సోనియా, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డితోపాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలు, రాష్ట్ర హక్కులు, నిధుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం తరపున పార్లమెంట్‌లో పోరాడతానని అన్నారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని, తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తానని చెప్పారు.